www.vastavam.in

# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక

ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust

| మంగళవారం | 18-03-2025 |

## బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

▪ అసెంబ్లీలో చర్చలో మంత్రి పొన్నం



**వాస్తవం, హైదరాబాద్:**

బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుంద న్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీ లో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగింద న్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం.



# వసుదేవుడెవరు...?

# గాడిదెవడు..??

(దండుగుల శ్రీనివాస్)

## ఎవడు ఎవని కాళ్లు పట్టుకునె...!

ఆడు ఎన్ని తిట్టిండు. నీకెట్టా మనసొచ్చింది రామన్న. లోపలికెట్టా రానిచ్చివవే. అక్కని తైతక్క అన్నడు. బాపును పోశెట్టన్నడు. బావని అగ్గిపెట్ట మచ్చ అన్నడు. ఇగ నిన్నైతే రకుల్ రావు అంటు ఎన్ని రంకులు పెట్టిండే. ఆనితోని కలిసి మన ఇంటోళ్లను ఎట్ల తిట్టించి సంబరపడి సంకలు గుద్దుకున్నడే. ఆడొద్దన్నడని ఈడు నీకాడికొస్తే నువ్వు ఆనితో మంచిగా కూసుని ముచ్చటవెడ్తవ్ లే. ఇంత కన్నా ఘోరముంటదనే. ఏ ఊకో తమ్మీ... ఆనంతల ఆడే ఒచ్చిండు. ఇగ ఆనితోని కయ్యమని అవతలికొచ్చిండు కదా. అందుకే రానిచ్చినా. అందునా ఆడు బీసీ కార్డు మెడలేసుకుని తిర్గుతుండు సూసినవ్ కదా. అయితే.... ఆన్ని నమ్మేదెవడే. ఆడో దొంగ. బ్లాక్‌మెయిలర్‌గాడు. ఆడు కాకపోతే ఈడని మాట్లాడతడు. ఈ గాడిది కాకపోతే ఆ గాదిదంటడు. ఏదో ఒక గాడిదెక్కి ఆని పని ఆడు చేసుకుంటడు. మనల్ని గాడిదల్ని చేస్తడన్నా. అరే ఊకోర్రి వయా.. వసుదేవుడసొంటోడు పోయి గాడిదకాళ్లు పట్టుకున్నడు. నేనేంత...? అంటే ఆడే గాడిదంటవ...? మరి నేనా..? అవునన్న ఆడు నిన్నే గాడిదను చేస్తడు చూడు. ఆడుకుని వాడుకుని నవ్వుల పాలు చేసుడు ఆనికి గాడిదపాలతో పెట్టిన విద్య. అన్న ... అది సరే గానీ, ఆడు మనతానికొచ్చిండా...? మనం ఆనితానికి వోయినమా..? అరే ఇప్పుడు ఎవడు ఎవనితానికి పోతేందీ..? అట్లకాదన్నా.... ఆడు మనతానికొచ్చిండు గాబట్టి ఆడే వసుదేవుడైతడు. మనమే గాడిదైతము. ఏందిరా ఊకుంటుంటే ఎక్కువ మాట్లాడుతున్నవు.. ఆనితో కలిసింది పాపం ఆఖ్రికి నన్నే గాడిదను చేసివన్ లే. అవునన్న ఆడంటడు. ఆళ్లతోని కలిసింది బీసీల కోసం.. అందర్నీ కలుపుకుపోతే ఆ క్రెడిట్ నాకే దక్కుతదిని చూస్తుండు. అదే చెప్తడు. ఆఖ్రికి మనల్ని బక్రాల్నీ... కాదు కాదు గదేగాండ్లను చేస్తడే. నువ్వు జూడు. నేనే పోయి కల్సిన కాబట్టి నేనే వసుదేవుడ్ని.. ఆడే గాడిద అని కూడా ఆడు చెప్పకతిర్గకపోతే నా చెప్పుతో కొట్టు. అరే పోనియ్యురా వారీ... మన టైం బాగలేదు. బాపు చెప్పినట్టు టైం బాగలేనప్పుడు జర అందర్నీ కల్పుకపోవాలె. పొట్టు పొట్టు తిట్టినోన్ని... రెండుకాళ్లెత్తి పెక్క పెక్క తన్నినోడ్ని గూడ్కన. అరే అట్లంటే... ఇప్పుడు మన పార్టీలున్నోళ్లు అధికారంల మినిష్టరైనోళ్లు తుక్కు తుక్కు తిట్టలే. ఆళ్లని కల్పుకుపోలె. ఇది గంతేనన్నట్టు. ఏమో అన్న ఈడు గాడిదన్నా... రెండు కాళ్లు ఎప్పుడు లేపి తంతడో తెల్వదు. ఎప్పుడు ఓంద్రపెట్టి బూడిదల పొర్లాడుతూ బూతులు తిడతడో నాకైతే తెల్వద్. సరే అవన్నీ తర్వాత సూస్కుందం తీయ్... ఇగ మళ్లీ తీయకు ఆ మల్లిగాని లొల్లి బంజెయ్.

## ఐదు కీలక బిల్లులకు ఆమోదం



**వాస్తవం, హైదరాబాద్:**

తెలంగాణ అసెంబ్లీలో ఐదు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మరో బిల్లును ప్రవేశపెట్టారు.

వీటితో పాటు. తెలుగు యూనివర్సి టీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు, దేవాదాయ చట్ట సవరణ బిల్లు, ఎస్సీ వర్గీ కరణ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వీటి కంటే ముం దు అసెంబ్లీ సమావే శాల్లో ఓ కీలక పరిణామం చోటు చేసు కుంది. సభ నుంచి ఏఐఎంఐఎం సభ్యులు వాకౌట్ చేశారు.

స్పీకర్ నడుపుతున్న సభ తీరును వారు నిరసిస్తూ, వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఇది గాంధీభవన్ కాదని.. అసెంబ్లీని అసెంబ్లీగా నడపాలని ఎంఐఎం సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు.. పలు ప్రశ్నలపై మంత్రి సీతక్క సమాధానాలు చెప్పారు.

దుబ్బాక నియోజకవర్గంలో బీసీ హాస్టల్‌లో చోటు చేసుకున్న సంఘటనను తెలంగాణ అసెంబ్లీలో చర్చించడంపై విమర్శలు, వివాదాలు నెలకొన్నాయి. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఈ ఘటనను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ. ఆత్మహత్యా యత్నం చేసిన విద్యార్థి గత రెండు రోజులుగా కోమాలో ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటన భయటకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు. ప్రభాకర్ రెడ్డి ఈ విషయంపై తీవ్రంగా స్పందిస్తూ.. ప్రభుత్వ పక్షం ఎక్కడా ఈ విషయంలో సహాయం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్కాలర్ షిప్‌లను 2022లో కేంద్రం నిలిపివేసింది

▪ రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడింది : మంత్రి సీతక్క



## అప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం



▪ ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం

▪ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**వాస్తవం, హైదరాబాద్:**

తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికే షన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమా ర్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం లోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యో గాలతో పాటు స్వయం ఉపాధి కల్పించ డంపై దృష్టి సారించామని ఆయన తెలిపా రు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడు తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండ ర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు.

టీ-జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామ న్నారు. యువ తకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్య మిస్తున్నామని చెప్పారు.

## తులం బంగారం కాకెత్తుకుపోయింది

▪ మ్యానిఫెస్టోను బైబిల్, భగవద్గీతతో సమానమని చెప్పి విస్మరించారు

▪ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం



**వాస్తవం, హైదరాబాద్:**

పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఇస్తామన్న హామీని రేవంత్ రెడ్డి సర్కార్ నిలుపుకోలేకపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని రేవంత్ రెడ్డి పలుమార్లు చెప్పారు. అది అబద్ధమని శాసనమండలి సాక్షిగా బయట పడింది. కల్యాణమస్తు పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. కల్యాణమస్తు పథకం గురించి మేం అడిగిన ప్రశ్నకు ఆ పథకాన్ని ప్రవేశపెట్టే ఆలోచన లేదని కౌన్సిల్ సాక్షిగా సమాధానం చెప్పారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతూన్నారు అని కవిత ధ్వజమె త్తారు. మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత మండిపడ్డారు.

ఆడపిల్లలకు అండగా కేసీఆర్ నిలబడ్డారు. తల్లిదండ్రులకు అండగా పాప పుట్టునప్పటి నుండి పెళ్లి అయ్యే వరకు కేసీఆర్ వారికి వెన్నుదన్నుగా నిలిచారు. మహిళ వ్యతిరేక ముఖ్యమంత్రిగా చరి త్రలో రేవంత్ రెడ్డి నిలుస్తాడు. నిన్న అసెం బ్లీలో కూడా సీఎం రేవంత్ రెడ్డి మహిళల పట్ల దురుసుగా మాట్లాడారు అది చీకటి రోజుగా భావిస్తున్నామని పేర్కొన్నారు.